తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ | సోమవారం | 16 - 03 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజీలు : 2

## వైశ్య ప్రజాప్రతినిధులు
# ప్రజాసేవతో ప్రజల మెప్పు పొందాలి

- మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకన్నకు ఘన సన్మానం
- హైదరాబాద్‌లో ఘనంగా వైశ్య ప్రజాప్రతినిధుల సన్మాన సభ



**ప్రజావారధి/మోత్కూరు**
మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాభిమానంతో గెలుపొందిన వైశ్య ప్రజాప్రతినిధులు ప్రజాసేవతో ప్రజల మెప్పు పొంది మంచి పేరు తెచ్చుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ. వెంకటేశ్వర్లు, వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కాల్వ సుజాత అన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం, తెలంగాణ ఆర్యవైశ్య విద్యావంతుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ ముషీరాబాద్ లోని వైశ హాస్టల్ లో నిర్వహించిన వైశ్య ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ సభలో మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్నగుప్తాను మెమొంటో అందజేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయాలని, పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని, అభివృద్ధి పనులు చేయాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాలని సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకన్న గుప్తా గత కొన్నేళ్లుగా ప్రజల్లో ఉండి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల వారితో పాటు వైశ్య ప్రతినిధులు అభినందించారు. వైశ్య ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన సభలో తనను సన్మానించడం పట్ల నిర్వాహకులకు వైస్ చైర్మన్ వెంకన్న గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ సెంట్రల్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, గంజి రాజమౌళి, సెంట్రల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
సోమవారం





# జయశ్రీకి సాహిత్య పురస్కారం

ప్రజావారధి/మోత్కూరు
మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయురాలు, కవయిత్రి మర్రి జయశ్రీ, సాహిత్య పురస్కారం అందుకున్నారు. జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ ఉగాది ఉత్సవాలు, కవి సమ్మేళనం, పురస్కారాల ప్రదానం కార్యక్రమం ఆదివారం రాయగిరిలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆమెకు పురస్కారం ప్రకటించగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణిరవికుమార్, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య, బండి రాజుల శంకర్, మామిడాల చంద్రశేఖర్, సోమ సీతారాములు, బండారు జయశ్రీ, రామాంజనేయులు చేతుల మీదుగా పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాహిత్య పురస్కారం అందుకున్న జయశ్రీకి ప్రజాభారతి సంస్థ అధ్యక్షుడు బొల్ల హన్మంత్, ప్రతినిధులు టి.ఉప్పలయ్య, ఇండ్ల రాంప్రసాద్, కాంబోజు మహేందర్, దబ్బెటి సోంబాబు, జవ్వాజి మహేందర్ అభినందనలు తెలిపారు.

# ఇందిరాపార్కు ధర్నాలో పాల్గొన్న వీఆర్ఏల వారసులు



ప్రజావారధి/మోత్కూరు
వీఆర్ఏల వారసులకు చట్టబద్దంగా ఇవ్వాల్సిన ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద వీఆర్ఏ వారసుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో మోత్కూరు మండలం నుంచి వీఆర్ఏల వారసులు తరలివెళ్లి పాల్గొన్నారు. ధర్నాలో రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొని మాట్లాడుతూ వీఆర్ఏ వారసుల న్యాయబద్దమైన పోరాటానికి మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. 61 ఏళ్ల పైబడిన వీఆర్ఏ వారసులకు ప్రభుత్వం ఇస్తామన్న ఉద్యోగాలు ఇవ్వాలని, అసెంబ్లీ సమావేశాల్లో వీఆర్ఏ వారసుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని ఎమ్మెల్సీ మల్లన్న ప్రకటించినట్టు తెలిపారు. ధర్నాలో వీఆర్ఏ వారసుల జేఏసీ మోత్కూరు మండల అధ్యక్షుడు జక్కుల ఎల్లయ్య, వీఆర్ఏ వారసులు బత్తిని కిషోర్, గొడుగు మత్స్యగిరి, అంబటి ఎల్లేష్ పాల్గొన్నారు.





# వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తాం

## మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య || కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్యశ్రీనివాస్‌రెడ్డి

**ప్రజావారధి/మోత్కూరు**

మున్సిపాలిటీలోని వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య, 8వ వార్డు కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్యశ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని 8వ వార్డులో ఆదివారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. వార్డులోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చుతా మని, వార్డులో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకవస్తే సమన్వయంతో కలిసి పని చేసి పరిష్కరిస్తామన్నారు. మున్సిపాలిటీలో కోతులు, కుక్కల బెడదతో ప్రజలు నిత్యం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వాట భారిన పడి గాయపడుతున్నారని, వాటి నివారణ కోసం తగిన చర్యలు చేపడతామన్నారు. ప్రజలు వార్డులను



పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారాన్ని మురికి కాల్వల్లో వేయవద్దని, వీధుల్లోకి వచ్చే స్వచ్ఛ ఆటోల్లో వేయాలని కోరారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అర్హులైన పేదలందరికీ పథకాలు అందేలా చూస్తామన్నారు. అనంతరం ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీ నిర్వహించారు. వార్డు కార్యాలయాన్ని ప్రారంభించి వార్డు ఆఫీసర్ సుప్రియారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న, కురుమిళ్ల ప్రమీల, మున్సిపల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ శ్రవణ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గడ్డం సోమనర్సయ్య, అవిశెట్టి రాజాలు, అవిశెట్టి స్వామి, ఎండి.ఆయాజ్, తీపిరెడ్డి సోమిరెడ్డి, పోచం భిక్షపతి, జంపాల జయమ్మ, బీసు రాహుల్, మెప్మా సభ్యులు పోచం సుప్రజ, భాగ్య, మున్సిపల్ సిబ్బంది బుర్ర రాము, ఎడ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

- కోతులు, కుక్కలను నివారించేందుకు ప్రణాళికలు
- అన్ని బజార్లలో మురికి కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణం
- 8వ వార్డులో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



